# సభాధ్యక్షుడు.. కార్యకలాపాల నిర్వాహకుడు




### స్పీకర్ వ్యవస్థ

- 1919 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా మొదటిసారి 1921లో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు ఏర్పాటు చేశారు.
- 1921 నుంచి 1947 వరకు స్పీకర్‌ని, డిప్యూటీ స్పీకర్‌ను ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ అని పిలిచేవారు.
- 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పేర్లను స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌గా మార్చారు. కానీ అమల్లోకి రాలేదు. కారణం 1935 చట్టంలోని సమాఖ్య విధానానికి సంబంధించిన శాసనాలు అమల్లోకి రాకపోవడమే.
- 1921కి ముందు సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా అధ్యక్షత వహించేవారు.
- 1921లో గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ద్వారా నియమించబడిన స్పీకర్ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సర్ అలెగ్జాండర్ ఫ్రెడరిక్ వైట్. ఇతను 1925 వరకు సెంట్రల్ అసెంబ్లీ ప్రెసిడెంట్‌గా పనిచేశాడు.
- 1925లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన మొదటి భారతీయుడు విఠల్‌భాయ్ జె.పటేల్.
- స్వతంత్ర భారతదేశంలో మొదటి స్పీకర్ గణేష్ వాసుదేవ్ మౌలాంకర్ (1952, మే15 నుంచి 1956 ఫిబ్రవరి 27 వరకు)
- జి.వి. మౌలాంకర్ రాజ్యాంగ పరిషత్ స్పీకర్‌గా 1946 నుంచి 1947 ఆగస్టు వరకు), తాత్కాలిక పార్లమెంట్ స్పీకర్‌గా (1949 నవంబర్ 26 నుంచి 1952 వరకు) వ్యవహరించారు. స్వతంత్ర భారత్ మొదటి డిప్యూటీ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్.

### ఎన్నిక

- లోక్‌సభ ఏర్పాటైన వెంటనే వీలైనంత త్వరగా లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని సభాపతిగాను మరొకరిని ఉపసభాపతిగా ఎన్నుకోవలసి ఉంటుంది. అయితే వీరు లోక్‌సభ సభ్యులై ఉండాలి. ఎన్నిక తేదీని రాష్ట్రపతి నిర్ణయిస్తారు.

### తాత్కాలిక స్పీకర్

- Pro-tem అనే లాటిన్ పదానికి అర్థం for the time being
- సాధారణ ఎన్నికలు ముగిసిన తర్వాత జరిగే లోక్‌సభ మొదటి సమావేశానికి స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ల పదవి ఖాళీగా ఉంటుంది. కాబట్టి ఆ సందర్భంలో అధ్యక్షత వహించడానికి ప్రధాని సూచించిన వ్యక్తిని రాష్ట్రపతి తాత్కాలిక స్పీకర్‌గా నియమిస్తారు. ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సాధారణంగా ఇతను ఇతర సభ్యులందరిలో సీనియర్ అయి ఉంటాడు.
- తాత్కాలిక స్పీకర్ ప్రధానంగా కింది 3 విధులు నిర్వహిస్తాడు.
  1) లోక్‌సభ మొదటి సమావేశానికి అధ్యక్షత వహించడం
  2) పార్లమెంట్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించడం
  3) స్పీకర్ ఎన్నికను నిర్వహించడం. స్పీకర్ ఎన్నిక పూర్తయిన తర్వాత ప్రొటెమ్ స్పీకర్ పదవి రద్దవుతుంది అంటే ఇది తాత్కాలిక పదవి.

### స్పీకర్ అధికారాలు, విధులు

- స్పీకర్ అధికారాలు, విధులు 3 విభిన్నమైన ఆధారాల నుంచి కల్పించబడినవి.
  ఎ) భారత రాజ్యాంగం
  బి) లోక్‌సభ కార్యకలాపాల నిర్వహణ, ప్రక్రియ నియమాలు
  సి) పార్లమెంటరీ కన్వెన్షన్

1) సభా సమావేశాలు గౌరవ ప్రదంగా నిర్వహించడం
2) లోక్‌సభ నియమాలను, పార్లమెంట్ ప్రక్రియలను వ్యాఖ్యానించడంలో సభలో అంతిమ అధికారం కలిగి ఉండటం.
3) సభలో కోరం లేకపోతే సభను వాయిదా వేయవచ్చు లేదా సస్పెండ్ చేయవచ్చు.
4) ఒక బిల్లుపై సమానమైన ఓట్లు వచ్చినప్పుడు నిర్ణాయక ఓటు వేస్తాడు.
5) లోక్‌సభ, రాజ్యసభల ఉమ్మడి సమావేశానికి అధ్యక్షత వహిస్తాడు.
6) లోక్‌సభ సభా నాయకుడు ప్రత్యేకంగా కోరినపుడు లోక్‌సభ రహస్య సమావేశం ఏర్పాటు చేస్తాడు.
7) ఒక బిల్లును ఆర్థిక బిల్లా లేదా సాధారణ బిల్లా అని నిర్ణయిస్తారు.
8) పార్టీ ఫిరాయింపుల చట్టం ఆధారంగా పార్టీ ఫిరాయించిన లోక్‌సభ సభ్యులను అనర్హులుగా ప్రకటిస్తారు.
9) వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్ల సమావేశానికి అధ్యక్షత వహిస్తాడు.
10) పార్లమెంట్ కమిటీలకు అధ్యక్షులను నియమిస్తాడు.
11) బిజినెస్ అడ్వైజరీ కమిటీ, రూల్స్ కమిటీ, జనరల్ పర్పస్ కమిటీలకు అధ్యక్షత వహిస్తాడు.
12) ఇండియన్ పార్లమెంటరీ గ్రూప్‌కు ఎక్స్ అఫీషియో చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

### స్పీకర్ హోదా

- స్పీకర్ లోక్‌సభ ముఖ్య ప్రతినిధి, లోక్‌సభ అధిపతి.
- ఇతను లోక్‌సభకు సభాధ్యక్షుడు
- ఇతనికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమాన హోదా ఉంటుంది.
- లోక్‌సభ సభ్యుల అధికారాలను, హక్కులను కాపాడతాడు
- లోక్‌సభ వ్యవహారాల్లో అంతిమ నిర్ణయాధికారం ఇతనిదే

### స్పీకర్‌కు గల స్వతంత్ర ప్రతిపత్తి

- పదవీకాల భద్రత.
- జీతభత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది.
- ఇతని పని, నడవడిక లోక్‌సభలో చర్చించరాదు, విమర్శించరాదు.
- ఇతని సభా కార్యకలాపాల నిర్వహణ ఏ కోర్ట్ పరిధిలోకి రాదు.
- నిర్ణాయక ఓటును కేవలం టై జరిగినపుడు మాత్రమే ఉపయోగించడం.
- ఇతని హోదా భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమానంగా ఉంటుంది

**స్పీకర్ డిప్యూటీ స్పీకర్ పదవులు ఖాళీ ఏర్పడటం, రాజీనామా, తొలగింపు ఆర్టికల్ 94:**

- స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోతే, వారు తమ పదవులను వదులుకోవలసి వస్తుంది.
- డిప్యూటీ స్పీకర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయడం ద్వారా స్పీకర్ తన పదవికి రాజీనామా చేయవచ్చు. అదే విధంగా స్పీకర్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేయడం ద్వారా డిప్యూటీ స్పీకర్ తన పదవికి రాజీనామా చేయవచ్చును.
- లోక్‌సభ సభ్యులు 14 రోజులు ముందు నోటీసు ఇచ్చి ఒక తీర్మానం ద్వారా స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను వారి పదవుల నుంచి తొలగించవచ్చు. అయితే లోక్‌సభ మొత్తం సభ్యుల్లో సాధారణ మెజారిటీ ద్వారా ఈ తీర్మానం ఆమోదించాలి.
- స్పీకర్ సభకు అధ్యక్షత వహించేటపుడు, డిప్యూటీ స్పీకర్ సాధారణ సభ్యుడిగానే పరిగణించబడతాడు.
- స్పీకర్ పదవి ఖాళీ అయినపుడు, విధులకు హాజరు కానపుడు స్పీకర్ విధులను డిప్యూటీ స్పీకర్ నిర్వహిస్తాడు.
- ఇటువంటి సందర్భంలో స్పీకర్‌కి ఉన్న అన్ని అధికారాలు కలిగి ఉంటాడు. రెండు సభలకు ఉమ్మడి సమావేశాన్ని జరిపే అధికారం కలిగి ఉంటాడు.
- డిప్యూటీ స్పీకర్ ఏదైనా ఒక పార్లమెంట్ కమిటీలో సభ్యునిగా నియమించబడితే అతనే స్వయం చాలకంగా అధ్యక్షుడు అవుతాడు.
- లోక్‌సభ రద్దయిన సందర్భంలో స్పీకర్ తన పదవికి రాజీనామా చేయనవసరం లేదు. తిరిగి లోక్‌సభ ఏర్పడి, మొదటిసారి సమావేశమయ్యే వరకు స్పీకర్ తన పదవిలో కొనసాగవచ్చు.
- సహజంగా అధికార పార్టీకి చెందిన వ్యక్తిని స్పీకర్‌గా ఎన్నుకోవడం జరుగుతుంది.

### డిప్యూటీ స్పీకర్

- డిప్యూటీ స్పీకర్ ఎన్నిక స్పీకర్ నిర్ణయిస్తాడు, ఎన్నిక తేదీని కూడా స్పీకర్ నిర్ణయిస్తాడు. అంటే స్పీకర్ ఎన్నిక తర్వాతనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది.
- లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకుంటారు.
- ఇతను తన రాజీనామాను స్పీకర్‌కి పంపాలి.
- 10వ లోక్‌సభ కాలం వరకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు ఒకే అధికార పార్టీకి చెందిన వారై ఉండేవారు. కానీ 11వ లోక్‌సభ కాలం నుంచి స్పీకర్ అధికార పార్టీకి, డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్ష పార్టీకి చెంది ఉండాలనే సంప్రదాయం ప్రారంభమైంది.
- స్పీకర్‌గానీ, డిప్యూటీ స్పీకర్‌గానీ పార్లమెంట్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ అనే హోదాతో ప్రమాణ స్వీకారం చేయరు.
- స్పీకర్ పదవికి ఖాళీ ఏర్పడితే సభాపతి విధులను డిప్యూటీ స్పీకర్ నిర్వహిస్తారు. డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉన్నట్లయితే లోక్‌సభ సభ్యుల్లో ఒకరిని స్పీకర్ విధులను నిర్వర్తించడానికి రాష్ట్రపతి నియమిస్తారు. ప్యానెల్ స్పీకర్స్
- లోక్‌సభ నియమావళి ప్రకారం లోక్‌సభ సభ్యుల్లో 10 మందికి ఎక్కువ కాకుండా ప్యానెల్ స్పీకర్‌లను నియమించే అధికారం లోక్‌సభ స్పీకర్‌కు ఉంటుంది. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఇద్దరూ సభకు హాజరు కాకపోతే వారి విధులను ప్యానెల్ స్పీకర్ నిర్వహిస్తారు.
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు రెండూ ఒకేసారి ఖాళీ అయినప్పుడు ప్యానెల్ స్పీకర్‌లు అధ్యక్షత వహించరాదు. ఇటువంటి పరిస్థితుల్లో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులకు వీలైనంత త్వరగా ఎన్నిక నిర్వహించాలి.
- ఈ సందర్భంలో సభా సమావేశాలు నిర్వహించడానికి రాష్ట్రపతి సభ్యుల్లో ఒకరిని తాత్కాలిక స్పీకర్‌గా నియమిస్తారు.
- స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్‌ని తొలగించే తీర్మానం
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను తొలగించాలంటే 14 రోజుల ముందు కనీసం 50 మంది లోక్‌సభ సభ్యులు ఒక నోటీసు ఇచ్చి మొత్తం సభ్యుల్లో మెజారిటీతో ఆమోదించాలి.
- సభాపతిని తొలగించడానికి ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ జరిగే సందర్భంలో స్పీకర్, లోక్‌సభలో ఉన్నప్పటికీ సభా కార్యక్రమాలకు అధ్యక్షత వహించరాదు.
- తనను తొలగించడానికి ప్రవేశ పెట్టిన తీర్మానంపై జరిగే చర్చలో స్పీకర్ పాల్గొనవచ్చు. అయితే తొలుత ఓటింగ్ జరిగినప్పుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి. తీర్మానానికి అనుకూలంగా, ప్రతికూలంగా సమాన ఓట్లు వచ్చినపుడు టై బ్రేకర్‌గా ఓటు హక్కును వినియోగించరాదు.

### సభాధ్యక్షుల జీతభత్యాలు

- ఆర్టికల్ 97 ప్రకారం రాజ్యసభ చైర్మన్, డిప్యూటీ చైర్మన్, లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లకు చెల్లించవలసిన జీత భత్యాలపై పార్లమెంట్ ఎప్పటికప్పుడు శాసనం చేయవచ్చు. అప్పటి వరకు రెండో షెడ్యూల్‌లో సూచించిన వేతనాలను చెల్లించాలి.

### పార్లమెంట్‌లో అనుసరించే ప్రక్రియలు

**తీర్మానం**

- తీర్మానం అంటే పార్లమెంట్ చేసే ఒక నిర్ణయం. ఇది చట్టం కాదు. వీటిని మంత్రులు ప్రతిపాదించవచ్చు. ప్రైవేటు సభ్యులు కూడా ప్రతిపాదించవచ్చు. వీటి ద్వారా సభ వివిధ వివాదాలపై తన అభిప్రాయాన్ని తెలియజేస్తుంది.

మొత్తం తీర్మానాలు 5 రకాలు
ఎ) చర్చా తీర్మానం
బి) సమాపన తీర్మానాలు
సి) సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం
డి) నో-డే-ఎట్-నేమ్డ్ తీర్మానం
ఇ) పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీర్మానం

### రాజ్యసభ చైర్మన్లు

- రాజ్యసభ మొదటి చైర్మన్ – సర్వేపల్లి రాధాకృష్ణన్
- రాజ్యసభ మొదటి డిప్యూటీ చైర్మన్ – కృష్ణమూర్తి రావ్
- అతి ఎక్కువ కాలం చైర్మన్‌గా పనిచేసినది – సర్వేపల్లి రాధాకృష్ణన్ (10 సం.లు), హమీద్ అన్సారీ (19 సం.లు)
- అతి ఎక్కువ కాలం డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసినది– నజ్మాహెప్తుల్లా (17 సం.లు)
- అతి తక్కువ కాలం చైర్మన్‌గా పనిచేసినది – వి.వి.గిరి (2 సం.లు)
- అతి తక్కువ కాలం డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసినది– ఎం.ఎ. జాకమ్ (8 నెలలు)
- తెలుగు రాష్ట్రాల నుంచి చైర్మన్‌గా పనిచేసిన వారు – వెంకయ్యనాయుడు
- డిప్యూటీ చైర్మన్‌గా పనిచేసిన మహిళలు వరుసగా – వయొలెట్ ఆల్వా, నజ్మాహెప్తుల్లా , ప్రతిభా పాటిల్

---

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

### ఈసీఐఎల్‌లో..

**హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 30
- పోస్టులు: గ్రేడ్-2 టెక్నీషియన్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 13
- వెబ్‌సైట్: https://www.ecil.co.in

### నైపర్‌లో..

**గువాహటిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 78
- పోస్టులు: ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సైంటిస్ట్/గ్రేడ్-1 టెక్నికల్ సూపర్‌వైజర్, గ్రేడ్-2 అసిస్టెంట్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 17
- వెబ్‌సైట్: https://www.niperguwahati.ac.in

### నిట్‌లో...

**కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో కింది మెడికల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్, సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 8
- వెబ్‌సైట్: https://nitc.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, ఫిజిక్స్
కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# ప్రాథమిక, మాధ్యమిక సామర్థ్యాల పరీక్షలు తెలిపినవారు?

డీఎస్సీ-టెట్ ప్రత్యేకం
సైకాలజీ

మార్చి 29 తరువాయి...



111\. సాంఘిక సాంస్కృతిక సిద్ధాంతం చెప్పినది?
1) కార్ల్ రోజర్స్ 2) అబ్రహం మాస్లో
3) ఛామ్‌స్కీ 4) ఎవరూ కాదు

112\. అహం సిద్ధాంతం లేదా ఆత్మ భావన సిద్ధాంతం తెలిపినవారు?
1) వైగోట్‌స్కీ 2) అబ్రహం మాస్లో
3) ఎరిక్‌సన్ 4) ఎవరూ కాదు

113\. సామీప్య వికాస మండలి స్కఫోల్డింగ్ పదాలను సిద్ధాంతంలో వివరించినవారు?
1) ఛామ్‌స్కీ 2) కార్ల్ రోజర్స్
3) వైగోట్‌స్కీ 4) స్కిన్నర్

114\. 'స్మృతి, విస్మృతి'పై ప్రయోగాలు చేసి టాచిస్టోస్కోప్ పరికరాన్ని వాడినవారు?
1) హంటర్ 2) హామిల్టన్
3) ఎబ్బింగ్ హస్ 4) ఎవరూ కాదు

115\. అశాబ్దిక పునఃస్మరణలను అంచనా కట్టే విలంబిత ప్రతిచర్య ప్రయోగాన్ని వివరించినవారు?
1) హంటర్ 2) హామిల్టన్
3) ఎబ్బింగ్ హస్ 4) ఎవరూ కాదు

116\. అఫేసియా అనే వ్యాధిపై పరిశోధన చేస్తూ జీరో ప్రాజెక్టు నిర్వహిస్తున్న సైకాలజిస్ట్?
1) వైగోట్‌స్కీ 2) గోల్‌మన్
3) గుడ్‌మన్ 4) గార్డెనర్

117\. సిరామరకల పరీక్షను వివరించినవారు?
1) రోషనాఫ్ 2) రోషాక్
3) ముర్రే, మోర్గాన్ 4) ఎవరూ కాదు

118\. కథా గ్రాహ్యక పరీక్ష (TAT) సూచించినవారు?
1) ముర్రే 2) మోర్గాన్
3) పై ఇద్దరు 4) చెల్లాక్

119\. నిర్ధారణ మాపనులను తెలిపినవారు?
1) థర్‌స్టన్ 2) గట్‌మన్
3) లైకర్ట్ 4) పై అందరూ

120\. MMPI రూపకర్తలు?
1) ముర్రే, మోర్గాన్
2) హతావే, మెకన్‌లే
3) ఎస్.బెల్లాక్, ఎల్. బెల్లాక్
4) గేట్స్, జర్సీల్ట్

121\. సాంఘిక మితి తెలిపినవారు?
1) పియాజే 2) ఎరిక్‌సన్
3) ఫ్రాయిడ్ 4) మోరినో

122\. సిరామరకల పరీక్షను అభివృద్ధి చేసినవారు?
1) ముర్రే 2) బెర్నార్ట్
3) బెక్ 4) రోషాక్

123\. వైఖరి మాపనులను తెలిపినవారు?
1) థర్‌స్టన్ 2) లైకర్ట్
3) గట్‌మన్ 4) ప్రైవస్నీ

124\. బోధన యంత్రాలను రూపొందించినవారు?
1) స్కిన్నర్ 2) ఎస్.ఎల్.ప్రెస్సి
3) సి.ఎల్.హల్ 4) స్టాన్లీహాల్

125\. 'సంకేత సిద్ధాంతం' కర్త?
1) టోల్‌మన్ 2) లెవిన్
3) కోఫ్కా 4) కోహ్లర్

126\. ఇంద్రియ చాలక అభ్యసనాన్ని సూచించినవారు?
1) కోహ్లర్ 2) కోఫ్కా
3) పియాజే 4) కోల్‌బర్గ్

127\. ఆవిష్కరణ అభ్యసన సిద్ధాంత కర్త?
1) బండూరా 2) బ్రూనర్
3) కోహ్లర్ 4) ఎవరూ కాదు

128\. ప్రజ్ఞ విభాజన వక్రరేఖను తెలిపినవారు?
1) బినే, సైమన్ 2) బినే, టెర్మన్
3) టెర్మన్, మెర్రిల్ 4) వెష్లర్

129\. అభ్యసన సంసిద్ధతను మానసిక విన్యాసంగా తెలిపినవారు?
1) వాట్సన్ 2) ఉడ్‌వర్త్
3) థారన్‌డైక్ 4) ఎవరూ కాదు

130\. క్రమబద్ధ, యాదృచ్ఛిక నమూనాలను సూచించినవారు?
1) రోజర్ ఫెదరర్ 2) విలియమ్స్
3) గాల్టన్ 4) ఎవరూ కాదు

131\. 19 మంది సమరూప కవలలపై పరిశోధన చేసినవారెవరు?
1) ఫ్రీమన్ 2) న్యూమన్
3) హర్లాక్ 4) పై అందరూ

132\. మిల్డ్రెడ్, రూత్ అనే ఇద్దరు కవలలపై పరిశోధన చేసినది ఎవరు?
1) న్యూమన్ 2) ఫ్రీమన్
3) పై ఇద్దరూ 4) హర్లాక్

133\. కవలలపై పరిశోధన చేసినవారు ఎవరు?
1) న్యూమన్ 2) ఫ్రీమన్
3) హర్లాక్ 4) పై అందరూ

134\. కవల పిల్లల్లో సాధారణ పిల్లల కంటే వికాసం తక్కువ అని అన్నది ఎవరు?
1) బ్లాడ్జ్ 2) హర్లాక్
3) ఫ్రీమన్ 4) న్యూమన్

135\. కవల పిల్లల్లో బాల్యపు కణాలు అధికం అని అన్నవారు ఎవరు?
1) హర్లాక్ 2) బ్లాడ్జ్
3) స్కోడాక్ 4) ఎవరూ కాదు

136\. పెంపుడు శిశువులపై ప్రయోగాలు చేసిన వారు?
1) స్కోడాక్ 2) గోర్డన్
3) గోడార్డ్ 4) బ్లాడ్జ్

137\. ప్రయోజనత వాదాన్ని తెలిపినవారు?
1) మెకైవర్ 2) మాస్లో
3) మెక్ డోగల్ 4) హామిల్టన్

138\. నకారాత్మక నిబంధనం ద్వారా పిల్లల్లో భాషను నేర్పవచ్చు అని తెలిపినది ఎవరు?
1) హలిడే 2) స్కిన్నర్
3) వెజాయిల్ 4) ఎవరూ కాదు

139\. పిల్లలు తమ కోరికలను తీర్చుకోవడానికి భాషను వాడతారని అన్నది ఎవరు?
1) వెజాయిల్ 2) స్కిన్నర్
3) ఛామ్‌స్కీ 4) హలిడే

140\. భాషను సార్వత్రిక ప్రమాణం అన్నది ఎవరు?
1) బర్న్‌స్టియం 2) వెజాయిల్
3) స్కిన్నర్ 4) ఛామ్‌స్కీ

141\. స్వీయ అంతర్గత భాషలను తెలిపినవారు?
1) వైగోట్‌స్కీ 2) ఛామ్‌స్కీ
3) స్కిన్నర్ 4) ఏదీకాదు

142\. పిల్లల మెదడు ఖాళీ పాత్ర లాంటిది, వారికి నిబంధనం ద్వారా విద్యను అందించవచ్చని వివరించినవారు?
1) పియాజే 2) ఛామ్‌స్కీ
3) స్కిన్నర్ 4) వైగోట్‌స్కీ

143\. ఆకృతి క్షేత్ర సిద్ధాంతం చెప్పినవారు?
1) రూబిన్ 2) ప్లేటో
3) మెకైవర్ 4) గేరి లాండ్

144\. అభ్యసన బదలాయింపులో రకాలను తెలిపినవారు?
1) గ్యారెట్ 2) ఎల్లిస్
3) డెస్సికో
4) ఎవరూ కాదు

145\. విద్యుక్త క్రమశిక్షణ సిద్ధాంతం అనే అభ్యసన బదలాయింపు సిద్ధాంతం చెప్పిన వారు?
1) అరిస్టాటిల్ 2) బినే
3) గెస్టాల్ట్ వాదులు 4) చార్లెస్ జడ్

146\. సంచిత మాపని రూపకర్త ?
1) బూగార్డస్ 2) థారన్‌డైక్
3) థర్‌స్టన్ 4) గట్‌మన్

147\. భేదాత్మక సహజ సామర్థ్యాల మాపని (DATB) రూపకర్త?
1) బిన్నెట్ 2) హెరాల్ట్ ఫోర్
3) వెస్‌మన్ 4) పై అందరూ

148\. DATB ని భారతీయులకు అనుకూలంగా మార్చినది?
1) అహుజ 2) సీషోర్
3) థర్‌స్టన్ 4) హాల్

149\. ప్రాథమిక, మాధ్యమిక సామర్థ్యాల పరీక్షలు (PMATB) తెలిపినవారు?
1) థారన్‌డైక్ 2) గిల్‌ఫర్డ్
3) థర్‌స్టన్ 4) బిన్నెట్

150\. మనస్సుకు కండరాలు ఉంటాయని, మనస్సు లక్కముద్ద లాంటిదని తెలిపిన విద్యావేత్త?
1) సోక్రటీస్ 2) ప్లేటో
3) అగస్టీన్ 4) అరిస్టాటిల్

151\. మనో లైంగిక వికాస సిద్ధాంత కర్త?
1) ఫ్రాయిడ్ 2) ఎరిక్‌సన్
3) యంగ్ 4) అడ్లర్

152\. వైయక్తిక మనో విజ్ఞాన శాస్త్రం గురించి తెలిపినవారు?
1) యంగ్ 2) అడ్లర్
3) ఫ్రాయిడ్ 4) ఎరిక్‌సన్

153\. విశ్లేషణాత్మక మనో విజ్ఞాన శాస్త్రాన్ని తెలిపినవారు?
1) యంగ్ 2) అడ్లర్
3) ఆల్‌పోర్ట్ 4) ఎవరూ కాదు

154\. అనిమస్, అనిమా, ఫార్సోనా లాంటి పదాలను తన సిద్ధాంతంలో ఉంచిన వ్యక్తి?
1) ఫ్రాయిడ్ 2) కాటిల్
3) ఆల్‌పోర్ట్ 4) యంగ్

155\. ఎడిపస్ కాంప్లెక్స్, ఎలక్ట్రా కాంప్లెక్స్‌లను తెలిపినవారు?
1) యంగ్ 2) కాటిల్
3) ఫ్రాయిడ్ 4) ఆల్‌పోర్ట్

156\. కింది వారిలో 'అహం' ఆధారంగా మనో సాంఘిక వికాసం చెప్పిన నియో ఫ్రాయిడ్?
1) ఏనా ఫ్రాయిడ్
2) సిగ్మండ్ ఫ్రాయిడ్
3) హెన్రీ ఎరిక్‌సన్ 4) యంగ్

157\. కోల్‌బర్గ్ నైతిక వికాసాన్ని విమర్శించిన వారు?
1) గిల్‌గార్డ్ 2) కోహ్లర్
3) పియాజే 4) గిల్లిగాన్

158\. వివిధ దశల్లో వికాస కృత్యాలు, అవరోధాలు తెలియజేసినవారు?
1) శ్రీవాస్తవ 2) హవిగ్ హర్‌స్టెలు
3) బాటియా 4) పియాజే

159\. ఇంట్రోస్పెక్షన్ అంటే అర్థం?
1) తనలోకి చూడటం
2) బయటికి చూడటం
3) వెనుకకు చూడటం 4) 1, 2

160\. అంతఃపరిశీలన పద్ధతిని ప్రాచుర్యంలోకి తెచ్చినవారు?
1) సెయింట్ ఆగస్టీన్ 2) ఊంట్
3) విలియం జేమ్స్ 4) ఎవరూ కాదు

161\. అంతఃపరిశీలన పద్ధతిని వ్యతిరేకించిన వారిలో ముఖ్యులు?
1) సెయింట్ ఆగస్టీన్ 2) ఊంట్
3) విలియం జేమ్స్ 4) 1, 3

162\. అంతఃపరిశీలన పద్ధతిని రూపొందించిన వారు?
1) ఊంట్ 2) విలియం జేమ్స్
3) ఎలిజబెత్ హర్లాక్ 4) సెయింట్ ఆగస్టీన్

163\. ఇంట్రోస్పెక్షన్ అంటే వ్యక్తి తనలోకి తాను తొంగి చూడటం, దీన్నే స్వీయ పరిశీలన అని కూడా అంటారు, ఈ పదాన్ని ఉపయోగించినవారు?
1) ఎలిజబెత్ హర్లాక్
2) సెయింట్ ఆగస్టీన్
3) ఉడ్‌వర్త్ 4) 1, 3

164\. డీఎస్సీలో ప్రథమ ర్యాంకు సాధించిన అభ్యర్థి విలేకర్లతో తన భావాలు వ్యక్తపరచడానికి దోహదపడే పద్ధతి ఏది?
1) స్వీయ పరిశీలన పద్ధతి
2) అంతఃపరిక్షణ పద్ధతి
3) సహజ పరిశీలన పద్ధతి
4) 1, 2

165\. ఉపాధ్యాయుడు బోధనలో ఉంటూనే తన బోధన విజయవంతం అయిందో లేదో వెంట వెంటనే తెలుసుకోవడానికి కింది వాటిలో ఏ పద్ధతి దోహదపడుతుంది?
1) అంతఃపరిక్షణ 2) అంతఃపరిశీలన
3) 1, 2 4) ఏదీకాదు

166\. చింపాజీల సాంఘిక ప్రవర్తన అడవుల్లో పరిశీలించడం కింది వాటిలో ఏది?
1) సహజ పరిశీలన
2) అసహజ పరిశీలన
3) సంచరిత పరిశీలన
4) అసంచరిత పరిశీలన

167\. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధన చేస్తూనే విద్యార్థుల ప్రవర్తనాంశాలను అధ్యయనం చేసేది?
1) అసంచరిత పరిశీలన
2) సహజ పరిశీలన
3) సంచరిత పరిశీలన
4) అసహజ పరిశీలన

168\. ఒక శిశువు తన ముందు ఉన్న బొమ్మతో సహజంగా ఆడుకునేటప్పుడు పరిశీలించే పద్ధతి?
1) సంచరిత పరిశీలన
2) అసంచరిత పరిశీలన
3) 1, 2 4) సహజ పరిశీలన

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 111-4 | 112-4 | 113-3 | 114-2 |
| 115-1 | 116-4 | 117-2 | 118-3 |
| 119-3 | 120-2 | 121-4 | 122-3 |
| 123-4 | 124-2 | 125-1 | 126-2 |
| 127-2 | 128-3 | 129-2 | 130-1 |
| 131-2 | 132-2 | 133-4 | 134-2 |
| 135-2 | 136-1 | 137-3 | 138-2 |
| 139-4 | 140-2 | 141-1 | 142-3 |
| 143-1 | 144-1 | 145-4 | 146-4 |
| 147-4 | 148-1 | 149-3 | 150-2 |
| 151-1 | 152-2 | 153-1 | 154-4 |
| 155-3 | 156-3 | 157-4 | 158-2 |
| 159-1 | 160-2 | 161-3 | 162-4 |
| 163-3 | 164-4 | 165-1 | 166-1 |
| 167-2 | 168-4 | | |

**పంతులు మధుబాబు**
స్కూల్ అసిస్టెంట్
జడ్‌పీహెచ్‌ఎస్
వెలువర్తి, వలిగొండ (మం)
యాదాద్రి భువనగిరి జిల్లా
9110307773

